**International Biodiversity conference 2012 16th Day on 16th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షస్ సెంటర్ లో పదహారోవ రోజు అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సు**

The State government announced the setting up of a biodiversity complex in association with the Central Government.

The proposed complex will include a museum and be a source of inspiration for people, especially the younger generation, to learn and practice sustainable ways of living, Chief Minister N. Kiran Kumar Reddy said.

He said the complex will be part of the special steps to commemorate the conduct of the historic event, the Conference of the Parties 11, the first to be hosted in the country.

A commemorative pylon built to acknowledge the participation of delegates from across the globe was inaugurated by Prime Minister Manmohan Singh on 16th October 2012.

The Chief Minister who addressed the plenary session of the high level segment of the Convention on Biodiversity (CBD) said the pylon was designed to capture the story of evolution of life and Hyderabad was the first city to host such a commemorative structure.

He invited the delegates from various countries to plant a sapling each in the biodiversity park so that the growth of saplings each year would signify the growing efforts to conserve and preserve biodiversity on ‘mother earth.’

Elaborating on the government’s plans, Mr. Kiran Kumar Reddy said it was planned to set up a Livestock Heritage Farm to preserve for posterity the State’s livestock breeds – Ongole and Punganur, sheep breed of Deccani and poultry breed of Aseel. This formed part of the commitment to achieve the Aichi target.

The government planned to develop Araku valley as a globally important agricultural heritage site in order to recognise the contribution of tribal families in developing ‘climate smart’ agriculture.

Appropriate documentation in this regard will be prepared for submission to the Food and Agriculture Organisation. Recalling how the country had a rich tradition of integrating culture with conservation of biodiversity, he said the sustainable use of bio-diverse resources would pave the way for economic development, particularly of the poor sections of society.

Inhabitants should have over-riding stake in sustainable use of natural resources and the policies proposed should capture this philosophy so that biodiversity was conserved for posterity.

The Chief Minister said the vibrant women's self-help groups had prompted the government to initiate Community Managed Sustainable Agriculture that, in turn, helped farmers in reducing the cost of cultivation and gave them ecological benefits. To further secure the lives of farmers, sustainable agriculture should be dovetailed with sustainable horticulture, dairy and poultry which were all constituents of biodiversity.

In a bid to kick-start the stalled process of raising global funds for biodiversity conservation, Prime Minister Manmohan Singh committed $50 million (over Rs. 264 crore) for what he called the 'Hyderabad Pledge' as India takes over the two-year presidency of the Convention on Biological Diversity.

This sum would "strengthen the institutional mechanism for biodiversity conservation in India. We will use these funds to enhance the technical and human capabilities of our national and State mechanisms to attain CBD objectives," Dr. Singh told delegates at the inauguration of the high-level segment of the U.N. summit on Tuesday. "We have also earmarked funds to promote similar capacity building in developing countries."

Senior Environment Ministry officials said the funding for other countries would be to the tune of Rs. 50 crore.

"We will put the Hyderabad Pledge on the website, and invite other nations to add their contributions," said Special Secretary M.F. Farooqui. "It was worked out with the CBD secretariat in the hope that we can use it as leverage for more global funding."

"One of the most difficult tasks facing this conference is agreement on how to ensure the mobilisation of adequate investment for biodiversity," said CBD executive secretary Braulio Ferreira de Souza Dias. "The launch of the Hyderabad Pledge...sets a strong example."

Negotiations on funding targets collapsed on Monday night and are set to resume on Wednesday. Developed countries wanted to start with discussions on need assessment and accountability through a reporting framework. Frustrated developing countries, who feel that this is mere stalling, stressed the need to set interim targets, at least.

As the negotiations enter the final stretch, Environment Minister Jayanthi Natarajan urged delegates to reach an agreement on interim investment commitments in order to "infuse confidence" and "generate momentum" for the implementation of the 2020 Aichi Targets on conservation.

Unless a decision is reached on funding, there will be no major success story for India to announce from Hyderabad, and the global community would have lost two more years in the drive for the 2020 targets. "This would be our collective failure," said Ms. Natarajan.

Later in the evening, she released an expert panel's report, which estimated that an annual investment of somewhere between $150 billion and $ 440 billion would be needed to meet the Aichi targets.

At the inaugural, the Prime Minister also acknowledged need for a "happy compromise that will secure a future that provides ecological and economic space for each one of us," a potentially significant statement at a time when environmental concerns are seen as hurdles to economic growth by a vocal industry lobby.

He emphasised need for "inclusive conservation" policies that would take into account the "GDP of the poor." He highlighted the Forest Rights Act, which gives legal sanctity to the rights of forest dwellers — "often the best friends of the biodiversity in the forests" — and said a similar approach would be adopted to protect the livelihoods of fishermen and marine biodiversity.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఒంగోలు గిత్తలు, పుంగనూరు ఆవులు, డెక్కన్ గొర్రెలు, పందెం కోళ్ల పరిరక్షణకు.. వాటి సంతతి పెంపు కోసం రాష్ట్రంలో బ్రీడింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. జీవవైవిధ్యానికి ప్రధానకేంద్రంగా పరిఢవిల్లుతున్న అరకు లోయను ప్రపంచస్థాయిలో వ్యవసాయ ప్రాధాన్య ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడి హెచ్ఐసీసీలో జరుగుతోన్న జీవ వైవిధ్య సదస్సులో

భాగంగా మంగళవారం ప్రారంభమైన హైలెవెల్ సెగ్మెంట్ (హెచ్ఎల్ఎస్)లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

కాప్ - 11కు గుర్తుగా పశువుల బ్రీడింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని వివరించారు. అరకులోయకు సంబంధించిన నివేదికను త్వరలోనే ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉన్న 'ఆహార, వ్యవసాయ సంస్థ'కు సమర్పిస్తామని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయంపై ఆధారపడి ఉందని, ఎక్కువ శాతం రైతులు చిన్న కమతాలపై ఆధారపడి సాగు చేస్తున్నారని.. ఇలాంటి చిన్న, సన్నకారు రైతాంగానికి బాసటగా నిలవాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశామన్నారు.

5000 ఏళ్ల నాటి వేద కాలం నుంచే దేశంలో జీవ వైవిధ్యం విరాజిల్లుతోందని సీఎం కిరణ్ అన్నారు. ఈ పరిజ్ఞానాన్ని మన పూర్వీకులు శిల్పాలు, తాళపత్ర గ్రంథాల రూపంలో భద్రపరిచి మనకందించారని పేర్కొన్నారు. ఆ వారసత్వాన్ని కొనసాగించే నేపథ్యంలో, ప్రస్తుత సదస్సుకు గుర్తుగా హైదరాబాద్‌లో 'జీవ వైవిధ్య కాంపెక్స్'ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కాంప్లెక్స్‌లో వివిధ రకాల మొక్కల పెంపకానికి పార్కు, పైలాన్ ఉంటాయన్నారు. సదస్సుకు వచ్చిన ప్రతి విదేశీ ప్రతినిధీ ఈ పార్కులో ఒక్కో మొక్క నాటాలని ఆయన సూచించారు.
దేశంలో జీవవైవిధ్య పరిరక్షణకు అవసరమైన వ్యవస్థాగత సదుపాయాలను మెరుగుపరచటానికి రూ.275 కోట్లు విడుదల చేస్తామని ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటించారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రూపొందించిన నగోయా ప్రోటోకాల్‌కు భారత్ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సులో చిట్టచివరి అంకమైన ఉన్నతస్థాయి సంప్రదింపులను మంగళవారం ఆయన ప్రారంభించారు.

మన దేశంలో అంతరించిపోతున్న పక్షి జాతులు, జీవవైవిధ్య ప్రాధాన్యత ఉన్న ప్రాంతాల చిత్రాలతో కూడిన పోస్టల్ స్టాంపులను విడుదల చేశారు. సభ్యదేశాల ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. "పర్యావరణానికి సంబంధించిన అంశాలపై అన్ని దేశాలూ ఒక ఉమ్మడి వేదికపైకి రావడం ఈ మధ్య కాలంలో జటిలంగా మారింది. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు సరిగ్గా లేకపోవడం వల్ల వచ్చే ఒత్తిడులను తట్టుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది" అని పేర్కొన్నారు.

"నగోయా ప్రోటోకాల్‌కు భారత్ పూర్తి మద్దతు ఇస్తోంది. సదస్సులోని సభ్యదేశాలు కూడా ఈ ప్రోటోకాల్‌ను ఆమోదించాల్సిందిగా కోరుతున్నా. జీవవైవిధ్య సదస్సు ఆలంబనగా 2010లో సాధించాలని నిర్దేశించుకున్న లక్ష్యాలను ఇప్పటికీ చేరుకోలేకపోయాం. ఈ పరిస్థితి మారాలి." అని ప్రధాని వ్యాఖ్యానించారు.

జీవవైవిధ్య పరిరక్షణ, అభివృద్ధి మన దేశ సంస్కృతి, సంప్రదాయాల్లో ఒక భాగమని ప్రధాని పేర్కొన్నారు. మనకు వారసత్వంగా వచ్చిన విజ్ఞానాన్ని పరిరక్షించుకోవటానికి అనేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. వేప, పసుపు వంటివాటిపై విదేశీయులు పేటెంట్ హక్కులు పొందుతున్న నేపథ్యంలో.. దీన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు రూపొందించిన డిజిటల్ లైబ్రరీ గురించి ప్రస్తావించారు.

"మన సంప్రదాయ విజ్ఞాన పరిరక్షణ కోసం ఒక డిజిటల్ గ్రంథాలయాన్ని (ట్రెడిషనల్ నాలెడ్జ్ డిజిటల్ లైబ్రరీ-టీకేడీఎల్) ఏర్పాటు చేశాం. అందులో 3.4 కోట్ల పేజీల సమాచారముంది. ఐరాస గుర్తించిన ఐదుభాషల్లో ఈ సమాచారం లభ్యమవుతుంది. ఈ సమాచారం సాయంతో.. ప్రపంచవ్యాప్తంగా వెయ్యికి పైగా బయోపైరసీ కేసులను గుర్తించగలిగారు. పేటెంట్‌ల కోసం పెట్టుకున్న 105 దరఖాస్తులను కొట్టేశారు" అని మన్మోహన్ వివరించారు. సంప్రదాయ విజ్ఞానాన్ని, సంప్రదాయ పంటలను కాపాడాల్సిన ఆవశ్యకత ఉందని ప్రధాని అభిప్రాయపడ్డారు.

"భారతీయ రైతులు విత్తనాలను స్వేచ్ఛగా, ఎలాంటి అడ్డంకులు లేకుండా వాడుకోవటానికి ఇష్టపడతారు. 'ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ యాక్ట్' ద్వారా రైతులు వివిధ రకాల విత్తనాలపై పేటెంట్లను పొందవచ్చు. ప్రస్తుత ప్రపంచంలో ఆహార భద్రత చాలా కీలకమైన అంశం. జీవ వైవిధ్యం దీనికి పరిష్కారాలను చూపిస్తుంది. అందువల్ల మన సంప్రదాయ పంటలను భద్రపరుచుకోవటానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

పేదరిక నిర్మూలనలో కీలకం: దేశంలో పేదరిక నిర్మూలన.. జీవవైవిధ్య పరిరక్షణ.. ఈ రెండు అంశాల నిమిత్తం తీసుకుంటున్న చర్యలకు సంబంధం ఉందని మన్మోహన్ వెల్లడించారు. "గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్వావలంబనకు జీవ వైవిధ్యాన్ని ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. స్థానిక ప్రజలు కూడా ఇందులో భాగస్వాములైనప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ ప్లెడ్జ్‌కు రూ.275 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు.

"సీబీడీకి ప్రస్తుతం భారత్ అధ్యక్షత వహిస్తోంది. పర్యావరణ పరిరక్షణకు అవసరమైన వ్యవస్థాగత సదుపాయాలు అభివృద్ధి చేయడానికి ఈ నిధులను కేటాయిస్తున్నాం. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో మన సాంకేతిక, మానవ వనరుల సంపత్తిని పెంచడానికి, సదస్సు లక్ష్యాలను చేరుకోవడానికి ఈ నిధులను ఉపయోగిస్తాం." అని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం కిరణ్, గవర్నర్ నరసింహన్, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జయంతీ నటరాజన్, జపాన్ పర్యావరణ శాఖ మంత్రి హిరోయుకీ నగహామా, ఐక్య రాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అచిమ్ స్టెయినర్, సీబీడీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ బాలియో ఫెరీరా తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను చేరుకోవటానికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టకపోతే.. దాన్ని సమష్టి పరాజయంగా భావించాల్సి వస్తుందని కేంద్ర మంత్రి జయంతీ నటరాజన్ తన ప్రసంగంలో హెచ్చరించారు. అదే జరిగితే భవిష్యత్తు తరాలు మనను

క్షమించవన్నారు.

డిసెంబర్ 12న జరిగే అంతర్జాతీయ ఎలర్జీ కాన్ఫరెన్స్‌కు.. ప్రపంచం నలుమూలల నుంచి 4000 మంది వైద్యప్రముఖులు హాజరవుతున్నారని వివరించారు. డిసెంబర్ 27 నుంచి 29 వరకూ ప్రపంచ తెలుగు మహా సభలను రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. 2013 నవంబర్‌లో ప్రపంచ వ్యవసాయ సదస్సు కూడా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామన్నారు.